


అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత
ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు

# ఆయనను ఎల్లప్పుడు జ్ఞాపకము చేసికొనుము

ఒంగారు పలకలపై మోర్మన్ గ్రంథము యొక్క చివరి మాటలను మొరోనై లిఖించుటను మీరు నాతో ఊహించుకుంటారా? అతడు ఒంటరిగా ఉన్నాడు. అతడు తన దేశమును, తన జనులను, మరియు తన కుటుంబము విఫలమగుటను చూసాడు. దేశము యుద్ధము యొక్క “నిత్య చక్రము” (మోర్మన్ 8:8) ఉన్నది. అయినప్పటికినీ అతడు నిరీక్షణ కలిగియున్నాడు, ఏలయనగా అతడు మన కాలమును చూసాడు! అతడు వ్రాయగల సమస్తములో, *జ్ఞాపకము చేసికొనుము* అని అతడు మనల్ని *ఆహ్వానించాడు* (మోర్మన్ 10:3 చూడుము).

అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ (1895—1985), నిఘంటువులో అతి ముఖ్యమైన మాట జ్ఞాపకము చేసుకొనుట అని బోధించుటకు ఇష్టపడ్డారు. మనము దేవునితో నిబంధనలు చేసాము కనుక, “మన మిక్కిలి గొప్ప అవసరత వాటిని జ్ఞాపకము చేసుకొనుట” అని ఆయన అన్నారు.1

లేఖనములంతటా జ్ఞాపకము చేసుకొను అను మాటను మీరు కనుగొనవచ్చు. నీఫై తన సహోదరులకు బోధించినప్పుడు, తరచుగా అతడు ప్రభువు యొక్క మాటలను జ్ఞాపకము చేసుకొనమని మరియు దేవుడు వారి పూర్వీకులను ఎలా రక్షించాడో జ్ఞాపకము చేసుకొనమని వారిని ఆహ్వానించాడు ( 1 నీఫై 15:11, 25; 17:40 చూడుము).

తన గొప్ప వీడ్కోలు సందేశములో, రాజైన బెంజిమెన్ *జ్ఞాపకము చేసుకొనుము* అనుమాటను ఏడుసార్లు ఉపయోగించాడు. అతడు తన జనులు వారిపట్ల “దేవుని గొప్పతనమును . . . మరియు మంచితనము మరియు దీర్ఘశాంతమును” జ్ఞాపకము చేసుకుంటారని ఆశించాడు (మోషైయ 4:11, 2:41, 4:28, 30, 5:11—12 కూడా చూడుము).

రక్షకుడు సంస్కారమును నియమించినప్పుడు, ఆయన త్యాగమును “జ్ఞాపకము చేసికొనుటకు” (లూకా 22:19) చిహ్నములను తీసుకోమని ఆయన తన శిష్యులను ఆహ్వానించాడు. మీరు, నేను వినే ప్రతీ సంస్కార ప్రార్థనలో, ఎల్లప్పుడు మాట తరువాత *జ్ఞాపకము చేసికొనుము* వచ్చును (సి మరియు ని 20:77, 79 చూడుము).

నా సందేశము జ్ఞాపకము చేసికొనుటకు ఒక ఆహ్వానమును, ఒక మనవిని కూడా కలిగియున్నది. ప్రతీవారము సంస్కారము యొక్క పరిశుద్ధ చిహ్నములను మీరు పాల్గొన్నప్పుడు మీరు జ్ఞాపకము చేసుకోవాల్సిన దానిగురించి ఇక్కడ మూడు సూచనలున్నాయి. అవి నాకు సహాయపడినట్లుగా, అవి మీకు సహాయపడతాయని నేనాశిస్తున్నాను.

## యేసు క్రీస్తును జ్ఞాపకముంచుకొనుము

మొదట, రక్షకుని జ్ఞాపకముంచుకొనుము. భూమి మీద ఉండగా ఆయన ఎవరు, ఆయన ఇతరులతో ఎలా మాట్లాడారు, మరియు ఆయన తన క్రియలందు దయను ఎలా చూపాడో జ్ఞాపకముంచుకొనుము. ఆయన ఎవరితో సమయాన్ని గడిపారు మరియు ఆయన దేనిని బోధించారో జ్ఞాపకముంచుకొనుము. రక్షకుడు “మేలు చేయుచు సంచరించెను” (అపోస్తులుల కార్యములు 10:38). ఆయన రోగులను దర్శించాడు. ఆయన తన తండ్రి చిత్తమును చేయుటకు ఒడంబడిక చేసుకున్నాడు.

అన్నిటికి పైగా, మనందరి కొరకు ప్రేమతో, మన పాపముల మచ్చను తీసివేయుటకు, ఆయన చెల్లించిన గొప్ప మూల్యమును మనము జ్ఞాపకము చేసుకొనవచ్చు. మనము ఆయనను జ్ఞాపకముంచుకొన్నప్పుడు, ఆయనను వెంబడించాలనే మన కోరిక వృద్ధి చెందును. మనము కాస్త దయగా, ఎక్కువ క్షమించువారిగా, మరియు దేవుని చిత్తమును వెదకి, దానిని చేయుటకు ఎక్కువ సమ్మతించువారిగా ఉండాలని కోరతాము.

## మీరు బాగా చేయాల్సిన దానిని జ్ఞాపకము చేసుకొనుము

పోలికలో మనము ఎంత అపరిపూర్ణులము మరియు దోషులమో ఆలోచించకుండా—ఆయన పరిశుద్ధత మరియు పరిపూర్ణతను---రక్షకుని గురించి ఆలోచించుట కష్టమైనది. మనము ఆయన ఆజ్ఞలకు విధేయులగుటకు నిబంధనలను చేసాము, అయినప్పటికిని, మనము ఈ ఉన్నత ప్రమాణములనుండి తరచుగా పడిపోతాము. కాని ఇది జరుగుతుందని రక్షకుడు ఎరుగును, అందుకే ఆయన సంస్కార విధిని మనకిచ్చారు.

సంస్కారము పాత నిబంధనలో బలులను అర్పించు ఆచారములో తన పేర్లను కలిగియున్నది, అది పాపము ఒప్పుకొనుటను కలిగియున్నది (లేవియకాండము 5:5 చూడుము). ఇక జంతు బలులను మనము త్యాగము చేయము, కానీ ఇంకా మన పాపములను మనము విడిచిపెట్టగలము. లేఖనాలు ఈ త్యాగమును “ఒక విరిగిన హృదయము మరియు ఒక నలిగిన ఆత్మ” (3 నీఫై 9:20) గా పిలిచాయి. పశ్చాత్తాప హృదయములో సంస్కారము వద్దకు రమ్ము (సి మరియు ని 59:12, మొరోనై 6:2 చూడుము). మీరు దానిని చేసినప్పుడు, మీరు పాపముల క్షమాపణను పొందుతారు మరియు దేవుని వద్దకు నడిపించు దారి నుండి మీరు తొలగిపోరు.

## మీరు చేస్తున్న పురోగతిని జ్ఞాపకము చేసుకొనుము

సంస్కార విధియందు మీ జీవితమును మీరు పరీక్షించినప్పుడు, మీ ఆలోచనలు మీరు చేసిన తప్పుపై

కేంద్రీకరించుటం మాత్రమే కాదు కానీ మీరు సరిగా చేసిన విషయాలపై కూడా—పరలోక తండ్రి మరియు రక్షకుడు మీతో సంతోషించినట్లుగా భావించినప్పటి క్షణాలను. సంస్కారమందు ఈ విషయాలను చూచుటకు సహాయపడుటకు దేవునిని అడుగుటకు కూడా మీరు ఒక క్షణము తీసుకోవచ్చు. మీరు చేసిన యెడల, మీరు ఏదైనా అనుభూతి చెందుతారని, నేను వాగ్దానమిస్తున్నాను. మీరు నిరీక్షణను భావిస్తారు.

నేను దీనిని చేసినప్పుడు, పరిపూర్ణతకు నేనింకా దూరముగా ఉన్నప్పుడు, నిన్నటికంటే ఈ రోజు నేను బాగా ఉన్నానని ఆత్మ నాకు అభయమిచ్చింది. రక్షకుని వలన, నేను రేపు ఇంకా బాగా ఉండగలననే విశ్వాసమును ఇది నాకిచ్చును.

ఎల్లప్పుడు సుదీర్ఘ కాలము, మరియు అది అధికమైన కేంద్రీకరించబడిన ప్రయత్నమును సూచించును. అన్ని సమయాలలో ఒకే విషయాన్ని ఉద్దేశ్యపూర్వకంగా ఆలోచించుట ఎంత కష్టమైనదో అనుభవమునుండి మీకు తెలుసు. కానీ ఆయనను ఎల్లప్పుడు జ్ఞాపకము చేసుకొనుటకు మీ వాగ్దానమును మీరెంత బాగా పాటించినప్పటికిని, ఆయన మిమ్మల్ని ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకుంటారు.

రక్షకుడు మీ సవాళ్ళను ఎరిగియున్నాడు. జీవితపు చింతలు మిమ్మల్ని ఒత్తిడి చేయుట ఎలా ఉంటుందో ఆయన ఎరిగియున్నాడు. ఆయనను ఎల్లపుడు జ్ఞాపకము చేసుకొనుట మరియు ఆయనకు విధేయులగుట వలన వచ్చు దీవెన మీకెంత తక్షణ అవసరమో ఆయన ఎరుగును---“(మీరు) ఎల్లప్పుడు ఆయన ఆత్మను (మీ) తో కలిగియుండునట్లు” (సి మరియు ని 20:77, వివరణ చేర్చబడింది).

కనుక, ఆయన ప్రతీవారము సంస్కార బల్ల వద్దకు ఆయనను ఎల్లప్పుడు మీరు జ్ఞాపకము చేసుకొనునట్లు ఆయన యెదుట సాక్షిగా ఉండుటకు మీకు మరొకసారి అవకాశమిస్తూ, మిమ్మల్ని తిరిగి స్వాగతిస్తున్నాడు.

వివరణ

1. Spencer W. Kimball, “Circles of Exaltation” (address to Church Educational System religious educators, June 28, 1968), 5.

---

ఈ సందేశము నుండి బోధన

జీవితము ఊపిరి సలపనిదిగా అయ్యి, మన రక్షకుడైన యేసు క్రీస్తును ఎల్లప్పుడు జ్ఞాపకము చేసుకొనుటకు మనకు కష్టమైనదిగా చేయవచ్చు. అయినప్పటికినీ, సంస్కారము, మనము ఆయన జీవితము మరియు బోధనలపై ప్రతిఫలించినప్పుడు ప్రతీవారము ఒక ప్రత్యేక సమయాన్ని అందించును. మీరు గృహ బోధన చేయువారితో, ఈ మౌన క్షణాలను ఉపయోగిస్తున్నారో ఆలోచించుము, మరియు రక్షకునిపై మీ దృష్టిని ఎలా హెచ్చిస్తారో చర్చించుము. మీరు వ్యక్తిగతంగా మెరుగుపరచుకోగల విషయాలపై ప్రతిఫలించుటకు ఆ క్షణాలను మీరేలా ఉపయోగిస్తారు? ప్రతీవారము మీరు చేయు పురోగతిని జ్ఞాపకముంచుకొనుట యొక్క విలువ ఏమిటి?

## యువత

### జ్ఞాపకము చేసుకొనుటకు మూడు విషయాలు

జ్ఞాపకము చేసుకొనుట అను మాట మోర్మన్ గ్రంథములో అనేకసార్లు కనబడును. నీఫై తన సహోదరులను దేవుడు వారి పూర్వీకులను ఎలా రక్షించాడో జ్ఞాపకము చేసుకోమని ప్రోత్సహించాడు. దేవుని యొక్క గొప్పతనమును జ్ఞాపకము చేసుకోమని రాజైన బెంజిమెన్ తన జనులను అడిగాడు. మరియు మొరోనై ప్రభువు ఎంత కనికరముగల వాడో జ్ఞాపకము చేసికొనమని తన పాఠకులను సూచించాడు.

రక్షకునిని జ్ఞాపకము చేసుకొనుట ముఖ్యమైనది---మనము సంస్కారము తీసుకొన్న ప్రతీసారి ఆయనను జ్ఞాపకము చేసుకొనుటకు మనము నిబంధన కూడా చేసాము. సంస్కారము తీసుకొన్నప్పుడు ఈ మూడు విషయాలను జ్ఞాపకము చేసుకోమని అధ్యక్షులు ఐరింగ్ మనల్ని ఆహ్వానిస్తున్నారు.

1. **యేసు క్రీస్తును జ్ఞాపకము చేసుకొనుము:** రక్షకుడు ఎలా సేవ చేసాడు మరియు ఇతరుల పట్ల ఎలా ప్రేమ చూపించాడో లేఖనాలను చదువుము. ఆయన ప్రేమను మీరేలా అనుభూతి చెందుతారు? రక్షకుడు చేసినట్లుగా ఇతరుల పట్ల ప్రేమను చూపి, మీరు ఎలా సేవ చేయగలరు ?
2. **మీరు బాగా చేయాల్సిన దానిని జ్ఞాపకము చేసుకొనుము:** పశ్చాత్తాప హృదయముతో మీ గత వారమును ప్రతిఫలించుము. మీరు మార్చగల ఒక విషయమును ఎంపిక చేయుము, మరియు మీరెంత అభివృద్ధి చేయగలరో వ్రాయుము. మీరు తరచుగా చూడగల చోట మీ లక్ష్యమును ఉంచుము.
3. **మీరు చేయుచున్న అభివృద్ధిని జ్ఞాపకము చేసుకొనుము:** మీరు చేయుచున్న మంచి వృద్ధిని మీరు చూచుటకు సహాయపడమని దేవుని అడుగుము.

మనము పరిపూర్ణులము కాము, కానీ రక్షకుడు దానిని ఎరిగియున్నాడు. అందుకే ఆయనను మనము జ్ఞాపకము చేసుకోవాలని అడుగుచున్నాడు. ఆయనను జ్ఞాపకము చేసుకొనుట మనకు నిరీక్షణను మరియు మెరుగుపరచుకోవాలని కోరుకొనుటకు మనకు సహాయపడును. మనము ఆయనను జ్ఞాపకము చేసుకొనుటకు విఫలమైనప్పుడు సమయాలలో కూడా, “ఆయనను ఎల్లప్పుడు మిమ్మల్ని జ్ఞాపకము చేసుకుంటున్నాడు,” అని అధ్యక్షులు ఐరింగ్ చెప్పుచున్నారు.

“ప్రభువు ఎంత కనికరము కలిగి ఉండెనో జ్ఞాపకము చేసుకొనుము” (మొరోనై 10:3).

## పిల్లలు

### యేసును జ్ఞాపకము చేసుకొనుట

మనము ఎల్లప్పుడు యేసు క్రీస్తును జ్ఞాపకము చేసుకోవాలని లేఖనాలు బోధించును. దాని అర్థము మనము ఆయన గురించి *ఎక్కువగా* ఆలోచించాలి మరియు ఆయన మాదిరిని అనుసరించాలి!

మీరు తరచుగా చూడగల చోట యేసు యొక్క చిత్రమును ఉంచుము.

“మీరు ఎల్లప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనిన యెడల, మీతో ఉండుటకు మీరు నా ఆత్మను కలిగియుందురు” (3 నీఫై 18:7)

© 2018 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/17. అనువాద ఆమోదము: 15046 421 యొక్క అనువాదము

# ఆమెను మరియు ఆమె కుటుంబమును తెలుసుకొనుట

దర్శించు బోధన ప్రతీ సహోదరిని ఎరిగి ప్రేమించుటను గూర్చినది, ఆవిధంగా మనము ఆమె విశ్వాసమును బలపరచుటకు సహాయపడగలము.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

రీటా జెప్పెన్సన్ మరియు ఆమె దర్శించు బోధకురాలు దర్శించి సువార్త సూత్రములను పంచుకొన్నప్పుడు వారు మంచి స్నేహితులయ్యారు. కాని వారి దర్శనాలు పదముల ఆటలను కలిసి ఆడుటను కూడ కలిగియున్నవి. అది తన దర్శించు బోధకురాలి గురించి రీటాకు ఇష్టమైన విషయము ఎందుకనగా వారు స్నేహితులని మరియు దర్శన కేవలము జాబితాను "సరిచూచుట" కాదని ఆమెకు తెలుసు. దర్శనమందు సహోదరీలు అనేక విషయాలను చేయగలరు, అవి కలిసి నడుచుట లేక పిల్లలు ఆడుకొనుచుండగా, తోటలో కొన్ని కలుపు మొక్కలను తీయుట వంటివి.

పన్నెండుమంది అపోస్తులుల కోరము యొక్క ఎల్డర్ జెఫ్రీ ఆర్. హాలండ్ చెప్పారు, "ఆయన పిల్లలకు ప్రభువు యొక్క దూతగా మిమ్మల్ని చూడుము. . . . ఒకరినొకరిని కావలికాస్తూ, మరియు శ్రద్ధ తీసుకొంటూ, సహాయపడే విధానములో ఆత్మీయ మరియు భౌతిక అవసరతలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మీరు యధార్థ యుగమును, సభ్యుల కొరకు సువార్త-ఆధారితమైన చింతను ఏర్పరచగలరు."1

ఇశ్రాయేలు యొక్క సంతానమును ప్రభువు మోషే ద్వారా "మీ మధ్య నివసించు పరదేశిని మీలో పుట్టినవానివలె ఎంచవలెను, నిన్నువలె వానిని ప్రేమింపవలెను" అని ఆజ్ఞాపించాడు (లేవియకాండము 19:34). మనము దర్శించే సహోదరీలు, మన సేవను ప్రారంభించినప్పుడు, "పరదేశులు" కావచ్చు, కాని ఆమె, ఆమె కుటుంబమును మనము తెలుసుకొన్నప్పుడు, "అవి తేలికగునట్లు ఒకరి భారములు ఒకరు భరించుటకు ఇష్టపడుచున్నందున" మన కోరిక హెచ్చగును మరియు "ఒకరి యెడల ఒకరు ఐక్యత యందు మరియు ప్రేమ యందు మన హృదయములు కలిసి మెలసియుంటాము" (మోషైయా 18:8, 21).

ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షత్వములో రెండవ సలహాదారిణి రీనా ఐ. అబర్టో సంఘములో ఈమధ్య విడాకులు పొందిన క్రొత్త సభ్యురాలిగా ఉన్నప్పుడు ఆమె గుర్తు చేసుకున్నారు. "నా దర్శించు బోధకులు నా ఇంటికి వచ్చారు," "మరియు వారు చేర్చబడ్డాననే అప్యాయతగల భావనను, ప్రేమను నా హృదయానికి తెచ్చారు."2

దీనిని ఆలోచించుము

మీరు దర్శించి బోధించు సహోదరీల కుటుంబాల లోపల, మీరు తెలుసుకొని గుర్తుంచుకోగల రాబోయే సంఘటనలేవి?

వివరణలు


1. Jeffrey R. Holland, "Emissaries to the Church," *Liahona*, Nov. 2016, 62.
2. Reyna I. Aburto, "What Has Relief Society Been for Me?" Brigham Young University Women's Conference, May 5, 2017.


పరిచర్య చేయుట

మనము దర్శించి బోధించిన ప్రతీ సహోదరి, ఆమె కుటుంబమును మనము తెలుసుకోగలిగినప్పుడు, ప్రతీఒక్కరి యొక్క ఆత్మీయ మరియు భౌతిక అవసరతలకు ఎలా స్పందించాలో వ్యక్తిగత ప్రేరేపణను మనము పొందుతాము.

© 2018 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/17. అనువాద ఆమోదము: 15046 421 యొక్క అనువాదము